సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
బుధవారం, మే 29, 2024
డిజిటల్





అడవిని పచ్చగా చూడాలనేది అతని ఆశయం. అందుకోసం ఏటా సీడ్స్ బాల్స్ చల్లాలని జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాడు. అడవి బాగుంటేనే మనం బాగుంటాం. ప్రకృతిని నాశనం చేస్తే మానవ సమాజం మనుగడకే ప్రమాదం అని అవగాహన కల్పిస్తున్నాడు. అందుకే నిత్యం మొక్కలు నాటుతూ అడవుల సంరక్షణ కోసం పాటు పడుతున్నాడు. వ్యక్తి ఏ పర్యావరణవేత్తో, పేరు మోసిన సైంటిస్టో కాదు.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్. చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారున మల్లెగుట్టపై గుట్ట అంత తిరుగుతూ, తాను తన కుటుంబంతో కలిసి తయారు చేసిన విత్తన బంతులను ఈ వచ్చే వర్షాకాలానికి ముందస్తుగా గుట్టంతా తిరుగుతూ వేలా విత్తన బంతులతో పాటు విత్తనాలను విసిరారు. ఇప్పటి వరకు కొన్ని లక్షల విత్తన బంతులను అడవికి కానుకగా ఇచ్చిన సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రకృతి ప్రకాష్‌పై ప్రత్యేక కథనం.

- తెలంగాణ ప్రభ, ప్రత్యేక ప్రతినిధి

# మేము వేసేది విత్తు కాదు..
# భావితరాలకు భవిష్యత్

## ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్

- మల్లెగుట్టపై విసిరిన సీడ్ బాల్స్
- అడవులను అలంకరించే దిశలో ప్రకృతి ప్రకాష్ ప్రయత్నం
- ఇప్పటి వరకు లక్షల్లో విసిరిన విత్తన బంతులు
- తనకు బాసటగా నిలిచిన కుటుంబం
- పద్మశ్రీ వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతి రక్షణలో ముందుకు సాగాలని పిలుపు..

2 లో

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా
# రైతులను ప్రోత్సహించాలి
అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

3 లో







# మేము వేసేదివిత్తు కాదు.. భావితరాలకు భవిష్యత్

## ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్

- మల్లెగుట్టపై విసిరిన సీడ్ బాల్స్
- అడవులను అలంకరించే దిశలో ప్రకృతి ప్రకాష్ ప్రయత్నం
- ఇప్పటి వరకు లక్షల్లో విసిరిన విత్తన బంతులు
- తనకు బాసటగా నిలిచిన కుటుంబం
- పద్మశ్రీ వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని ముందుకు
- ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతి రక్షణలో ముందుకు సాగాలని పిలుపు..



**తెలంగాణ ప్రభ,ప్రత్యేక ప్రతినిధి :**
రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ చందుర్తి మండలం లింగంపేట గ్రామ చివారున మల్లె గుట్టపై సోమవారం గుట్ట అంత తిరుగుతూ, తాను తన కుటుంబంతో కలిసి తయారు చేసిన విత్తన బంతులను ఈ వచ్చే వర్షాకాలానికి ముందస్తుగా 9వేల సీతాపల విత్తన బంతులను, మూడు కేజీల పులిచింత పల్ల విత్తనాలను తన కుమారుడితో కలిసి గుట్టంతా తిరుగుతూ విత్తన బంతులతో పాటు విత్తనాలను విసిరారు. ప్రకృతి ప్రకాష్ మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా భావితరాల మేలు కోసమే పచ్చని ప్రకృతిక నిరంతరం కృషి చేస్తున్నానని పచ్చని అడవులు ఉంటేనే పల్లె పట్టణాలు ప్రజలు నూరేళ్లు పచ్చగా జీవిస్తారని పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకొని అప్పటి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్లు కృష్ణ భాస్కర్, యాస్మిన్ బాషా, డీపీఆర్ఓ మామిళ్ల దశరథం ప్రోత్సాహంతో అడవులలో ఇప్పటివరకు నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. 18లక్షల విత్తనాలతో పాటు 12 లక్షల విత్తన బంతులను డ్రోన్ల ద్వారా కలెక్టర్ ఎస్పీ జెడ్పీ ల చేతుల మీదుగా ప్రారంభించి లింగంపేట, రుద్రంగి, మానాల, శివంగలపల్లి, గంభీరావుపేట, అక్కపెల్లి, ఘర్జనపల్లి, రుద్రంగి, కొండగట్టు అడవులలో సైతం విత్తన బంతులను గత సంవత్సరం వరకు వెదజల్లారు. ఈ సంవత్సరం వచ్చే జూన్ చివరలో ఆరు లక్షల విత్తన బంతులను డ్రోన్ల సహాయంతో అడవులలో వెదజల్లాలని లక్ష్యంగా అల్ల నేరేడు, జామ, సీతఫల, నేరేడు, కాజు, మర్రి, పులిచింత, ఈత, పల్ల విత్తనాలను ఇంటి ఆవరణములో విత్తన బంతులను కుటుంబ సమేతంగా తయారు చేస్తూ చల్లెందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. కోతుల బెడదతో రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి అడవి ప్రాంతాలను వదిలి... పల్లె బాటవాట్టిన జీవరాశులను మళ్లీ అడవుల్లోకి పంపించాలని, నూరు తరాలవరకైనా బావితరాలు పచ్చని ప్రకృతిలో ఆరోగ్యంగా జీవించాలని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నామన్నారు. జీవ జలం ఎక్కడైతే ఉంటుందో జీవులు అక్కడ జీవిస్తాయన్నారు. అడవులలో గుట్టలలో సైతం కుంటలను తవ్వాలన్నారు. అడవిలో కాసిన పండ్లు ఫలాలను మూగజీవులు తింటూ అక్కడే నీళ్లు తాగుతూ అడవుల్లోనే జీవిస్తాయని చెప్పారు. అడవులు నరికివేత, గుట్టలు బండలు ధ్వంసం అడవులలో అలజడులు కావడంతోనే మూగజీవులు కోతులు బెదిరి పల్లెబాట పట్టి ప్రజలపై దాడులు చేస్తున్నాయన్నారు. మనుషులు తమ స్వార్థాల సంపదల కోసం చేస్తున్న అక్రమాలే నేడు పట్టణ పల్లెలకు శాపంగా మారాయన్నారు. ఇకనైనా ప్రజలు మేలుకోకుంటే మాత్రం రానున్న కాలంలో ప్రాంతాలన్నీ కరువుగా మారి అధిక వేడితో పిట్టల్లా రాలే సందర్భం కచ్చితంగా వస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రకృతి రక్షణకై తాను చేస్తున్న కృషిని గమనించిన తన కుటుంబం అంతా నా దారిలో నడవడం వారి సహకారంతోనే విత్తన బంతులను తయారు చేస్తూ అడవిలో వెదజల్లుతున్నామని వివరించారు. 'మేము వేసేదివిత్తు కాదు.. భావితరాలకు భవిష్యత్' అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతి రక్షణలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రకాష్‌కు సహాయంగా తన కుమారుడు జాన్సన్, గాలిపెల్లి రవీందర్, కన్నూరి సురేష్, ఆవునురి రాజు, శ్రీనివాస్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.





# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వయసు పెరిగింది, కానీ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు.మొన్న జరిగిన ఎలక్షన్ లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఒకటేనని అన్నారు. గతంలో బీజేపి ఎంపీ అరవింద్ కు సపోర్ట్ చేసింది మీరు కాదా అని అన్నారు. వయసుకు మించి ఏదో ఏదో మాట్లాడుతున్నారు. గతంలో మీకు ప్రజలే బుద్ధి చెప్పారు. అది మర్చిపోయారా? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా చేసింది ఏమీ లేదు. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పెద్దలు అన్న గౌరవం లేకుండా వాడు వీడు అని మాట్లాడతారు. గెలుపైన ఓటమైన ప్రజలే నిర్ణయిస్తారు. ఇకముందైన వయసుకు తగ్గ మాటలు మాట్లాడాలని, మీ రాజకీయ అనుభవము అంతా నాకు వయసు లేదు మీరంటే గౌరవం కలదు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత, ఎంపీపీ సాయిరెడ్డి ఉన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ బాధ్యులను శిక్షించాలి

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణమైన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఇందులో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు నివాసం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా, కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను, కౌన్సిలర్లను నాయకులను బలవంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడిలను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్లు ఆనాడు వివరించడం జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని ఆరోపించారు. దీనికి భాద్యతగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ రాజీనామా చేయాలన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం వారు ఆర్డిఓ ను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీామ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎండిఅన్వర్, లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం, పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు , మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం, మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్, పసుల కృష్ణప్రసాద్, తుపాకుల బాజన్న, తదితరులు పాల్గొన్నారు.





## మలేషియాలో మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో కెపి వివేకానంద 3వ సారి సార్వత్రిక ఎన్నికలలో గెలవాలని గత సంవత్సరం జూలై మాసంలో మలేషియాలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవంబర్ మాసం లో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలోనే అత్యధికంగా 85,570 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన కెపి వివేకానంద గెలుపు నిమిత్తం మలేషియాలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మొక్కు తీర్చుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దుదిమెట్ల సోమేశ్ యాదవ్ జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకుడు ఎత్తరి మారయ్య, వేణుయాదవ్, జనార్ధన్ పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా
# రైతులను ప్రోత్సహించాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ప్రత్యామ్నాయ పంటలో సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో యాసంగి సీజన్ 2023-24 విత్తిన పైరు విస్తీర్ణములకు స్థిరీకరణ సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో వివిధ అధికారులతో చర్చించి పంటల వారీగా స్థిరీకరించబడిన విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని జిల్లాస్థాయి పైరు విస్తీర్ణములను తయారు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో జిల్లాలో మొత్తం 1,78,574 ఎకరంలు సాగు జరిగిందని, ఇందులో అత్యధికంగా 97.8శాతం మేర వరి పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్లో భూగర్భ నీటివనుల ద్వారా 1,51,100 ఎకరాలకు, ఉపరితుల జల వనరుల ద్వారా 27,474 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో రాబోయే వ్యవసాయ సంవత్సరంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్, పండ్ల పెంపకం, కూరగాయల సాగు మొదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సబ్సిడీలను రైతులకు వివరిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు అధికంగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జ్యోతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రేణుకకు ఆకాంక్ష ఫౌండేషన్ అపన్న హస్తం

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట లోని రాజీవ్ గృహకల్ప లో నివసిస్తున్న రేణుక కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షులు సిహెచ్ వి రామారావు వారు నివసిస్తున్న గృహానికి వెళ్లి ఆపన్న హస్తం అందించారు. వారికి కావలసిన మెడికల్ కిట్టు, బియ్యం, నిత్యవసర వస్తువులు, పండ్లు అందించారు. వారికి మనో ధైర్యం కలుగా చేసి, భవిష్యత్తులో అండగా ఉంటమని తెలిపారు. కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ సభ్యులు నవీన్ రామోజీ, అనిల్, సీనియర్ జర్నలిస్టులు ఎర్ర యాకయ్య, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలతో మోసపోవద్దు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని జల్లాపల్లి అభాధి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు కొనుగోలు చేసే సీడ్ విత్తనాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అగ్రికల్చర్ ఆఫీసర్ సుప్రియ రైతులకు అవగాహన కల్పించారు. రైతులు కొనుగోలు చేసిన సీడ్ బ్యాగ్ రసీదును తప్పనిసరిగా దుఃఖన యజమాని నుండి తీసుకోవాలని సూచించారు. ప్రైవేటు వ్యక్తుల నుండి సీడ్ బ్యాగులను కొనుగోలు చేయరాదన్నారు. సహకార సంఘాల్లో విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దేవిసింగ్ రైతులు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంప్లో ఎన్టీఆర్ 101వ జయంతిని ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులకు పోచారం సురేందర్ రెడ్డితో పాటు మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, బంజారా నాయకులు బాధ్య నాయక్, జెడ్పిటిసి శంకర్ పటేల్, ఉమ్మడి మండలాల బీఆర్ఎస్ పార్టీ సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, కన్వీనర్ ఎజాజ్ ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అనిల్, కులకర్ణి బ్యాగరి రాములు, శ్రీధర్, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యం, సాహసం యొక్క జ్ఞాపకం
# మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవం

## నేడు అంతర్జాతీయ మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవం



ప్రతి సంవత్సరం మే 29న మనం అంతర్జాతీయ మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవాన్ని జరుపుకుంటాము. 1953న ఈ రోజే, ఎడ్మండ్ హిల్లరీ మరియు టెన్జింగ్ నార్గే అనే ఇద్దరు అధిరోహకులు ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం అయిన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్న మొదటి వ్యక్తులుగా చరిత్రలో నిలిచారు. ఈ ఘనమైన సాధనను స్మరించుకోవడానికి మరియు హిమాలయాల అద్భుతమైన పర్వతాన్ని గౌరవించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2028లో నేపాల్ ప్రభుత్వం అధికారికంగా మే 29 ని అంతర్జాతీయ ఎవరెస్టు దినోత్సవం గా ప్రకటించింది. అప్పటి నుండి ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్వతారోహకులు మరియు సాహసోపేతులు జరుపుకుంటున్నారు.

### ఎవరెస్ట్ చరిత్ర

ఎవరెస్ట్ పర్వతాన్ని టిబెట్ లోని సాగర్‌మాథా అని, నేపాల్ లోని చోమోలూంగ్మా అని పిలుస్తారు. 1856లో బ్రిటిష్ సర్వేయర్లచే ఈ పర్వతం యొక్క ఎత్తును మొదట కొలవడం జరిగింది.1920లలో, బ్రిటిష్ అధిరోహకులు ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకోవడానికి అనేక ప్రయత్నాలు చేశారు, కానీ వాతావరణ పరిస్థితులు మరియు ఎత్తు వల్ల వారు విఫలమయ్యారు.1953లో, న్యూజిలాండ్‌కు చెందిన ఎడ్మండ్ హిల్లరీ మరియు నేపాల్‌కు చెందిన టెన్జింగ్ నార్గే ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకున్న మొదటి వ్యక్తులుగా చరిత్రలో నిలిచారు.

### ప్రాముఖ్యత

ఎవరెస్ట్ పర్వతం ప్రపంచంలోనే అత్యున్నత శిఖరం, ఇది సముద్ర మట్టంపై 8,848.86 మీటర్ల (29,031.7 అడుగుల) ఎత్తుకు చేరుకుంటుంది.ఇది హిమాలయాలలో భాగం, ఇది ప్రపంచంలోనే అత్యున్నత పర్వత శ్రేణి.ఎవరెస్ట్ అనేది అనేక రకాల మొక్కలు మరియు జంతువులకు నిలయం, వీటిలో చాలా వరకు అరుదైన లేదా అంతరించిపోయే ప్రమాదం ఉంది.ఈ పర్వతం అనేక నదులకు నీటి వనరు, అవి దక్షిణ ఆసియాలోని కోట్లాది మంది ప్రజలకు జీవనాధారం.ఎవరెస్ట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనేక మంది అధిరోహకులకు ఒక ప్రసిద్ధ గమ్యస్థానం.

### ఎవరెస్ట్ దినోత్సవం ప్రాముఖ్యత

ఎవరెస్ట్ యొక్క అందం మరియు ప్రాముఖ్యత గురించి ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.హిమాలయాల పర్యావరణాన్ని రక్షించడానికి మరియు పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడం దీని లక్ష్యం. ఇది మనం గ్రహం పై ఎత్తైన ప్రదేశాన్ని చేరుకున్న మానవ సాధనను జరుపుకునే సమయం. ఇది పర్వత రోహకులు ఎదుర్కొంటున్న సవాలు గురించి మరియు ఎవరెస్టు పర్యావరణ వ్యవస్థను కాపాడుటానికి మనం చేయాల్సిన కృషి గురించి అవగాహన కల్పించడానికి ఒక అవకాశం. ఎవరెస్ట్ పర్వతం శతాబ్దాలుగా మానవ కార్యకలాపాల వల్ల కలిగే కాలుష్యం మరియు చెత్త వల్ల బాధపడుతుంది. ఇది దినోత్సవం ఈ సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు ఈ అద్భుతమైన పర్వతాన్ని భవిష్యత్ తరాలకు కాపాడటానికి చర్యలు తీసుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాలుగా జరుపుకుంటారు. పర్వతారోహణ అభియానా లు మరియు ట్రెకింగ్ యాత్రలు, ఎవరెస్ట్ చరిత్ర మరియు సంస్కృతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం. పర్యావరణ పరిరక్షణ ప్రచారాలు చేయడం. ఎవరెస్ట్ పరిరక్షణ గురించి వివిధ రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను సంప్రదాయ నృత్యాలను నిర్వహించటం దీనికి సంబంధించి స్ఫూర్తి దాయకమైన చలనచిత్రాలను అందించే బాధ్యత కూడా నేటి సమాజం పై ఉంది. ఎవరెస్ట్ అధిరోహణ అసాధ్యమైనదిగా భావించబడిన ఒక ఘనత. ఈ విజయం మానవ దృఢ నిశ్చయం మరియు పట్టుదల ఎంత ఎత్తుకు చేరుకోగలదు చాటి చెప్పింది. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించటం ఒక ప్రమాదకరమైన పని అయినప్పటికీ ఎంతో మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి శిఖరాన్ని చేరుకోవాలని కలలు కన్న ప్రయత్నించిన ధైర్యవంతులైన పర్వతారోహలకు ధైర్యాన్ని స్మరిస్తుంది. ఎవరెస్ట్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతం అయితే వాతావరణ మార్పుల ప్రభావాలకు కూడా ఇది అత్యంత అనుకూలంగా ఉంటుంది. ఈ దినోత్సవం ఈ ప్రత్యేకమైన పర్యావరణ వ్యవస్థను రక్షించడానికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి అవగాహన కల్పిస్తుంది. మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవం మానవ సాహసం యొక్క ఒక గొప్ప విజయానికి ఒక స్మారక చిహ్నం మాత్రమే కాదు మన గ్రహం యొక్క అత్యున్నత శిఖరాన్ని రక్షించడానికి మనం కలిసి పని చేయాల్సిన అవసరాన్ని కూడా గుర్తుచేస్తుంది. ఈ దినోత్సవం మనం ప్రకృతితో మన సంబంధాన్ని పుణం పరిశీలించడానికి మరియు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్లానెట్ను అందించటానికి మనం చేయగలిగే దంత చేయడానికి ఒక మంచి అవకాశం.

సంవత్సరంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు 51 రోజులు పాటు శ్రమించి 14 మంది విద్యార్థులు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం జరిగింది. దీనికి సంబంధించి అప్పటి వెల్ఫేర్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ తన శక్తి మేరకు విద్యార్థులను ప్రోత్సహించి వారికి కావలసిన ఆత్మవిశ్వాసాన్ని ఆర్థిక సహాయాన్ని అందించి తల్లిదండ్రులు ప్రభుత్వ సహకారంతో 14 మంది విద్యార్థులు ఎవరెస్టుని అధిరోహించడానికి కావలసిన అవకాశాన్ని కల్పించారు. నేడు గ్రామీణ గిరిజన ప్రాంత విద్యార్థులలో కూడా ఎవరెస్టు పర్వతంపై ఎవరెస్టు శిఖరం అధిరోహించాలని అవగాహన కల్పించడం సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుతున్న పేద మధ్యతరగతి గిరిజన దళిత విద్యార్థులు ఎలాంటి ఘనతను సాధించటం తెలంగాణకి మాత్రమే కాదు భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచస్థాయికి ఎగరేసిన ఘనత దక్కింది అంటే దీనికి గల కారణం కిందిస్థాయి అంటే బడుగు బలహీన వర్గాల విద్యార్థులను కూడా ఈ మేరకు తమ విజయాన్ని సాధించారు అంటే అక్కడ ప్రోత్సహించిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రభుత్వాధికారులు అందరితోపాటు వారికి దిక్సూచిగా వ్యవహరించిన ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ గురుకుల పాఠశాలలకు తన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ఇలాంటి ఆదర్శవంతమైన విద్యార్థులను తయారు చేయడంలో భవిష్యత్తులో ఇలాంటి విద్యా సంస్థల నుంచి ముందుకు రావాలని ఆశిస్తూ ఈ ఘనత సాధించిన విద్యార్థుల అందరికీ అంతర్జాతీయ మౌంట్ ఎవరెస్ట్ దినోత్సవం సందర్భంగా 2014 మే 25న పూర్ణ మలావత్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన అతి చిన్న వయసుకురాలు మౌంట్ ఎవరెస్ట్ ని అధిరోహించి తెలంగాణ గుండె ధైర్యాన్ని విశ్వవ్యాప్తం చేసి ఘన కీర్తి సాధించింది. ఈ వ్యాసాన్ని ఇప్పటివరకు ఎవరెస్టు అధిరోహించిన వారికి అంకితం ఇస్తూ.





వ్యాసకర్త
పూసపాటి వేదాద్రి
కవి సాహితి విశ్లేషకులు
+91 99121 97694



## మల్లంపేటలో కూలివేతలు

### అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దుండిగల్ గండి మైసమ్మ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట బాలాజీ లేఔట్ లో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మిస్తున్న బిల్డింగును దుండిగల్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సంజన ఆధ్వర్యంలో మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుంచి అయినా నిర్మాణదారులు అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ కూల్చివేతలో చైన్ మెన్ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# మరోసారి రవితేజ జోడీ కడుతున్న శ్రీలీల!

టాలీవుడ్‌లో కెరియర్‌ను మొదలుపెడుతూనే రాకెట్ స్పీడ్‌తో దూసుకుపోయిన కథానాయికల జాబితాలో శ్రీలీల కనిపిస్తుంది. అందం .. అభినయం.. డాన్స్.. ఈ మూడు విషయాల్లో వంకపెట్టలేని హీరోయిన్ ఆమె. అలాంటి శ్రీలీలకు ఈ మధ్య వరుస పరాజయాలు ఎదురవుతూ రావడం ఆమె అభిమానులను నిరాశపరిచిన అంశం. శ్రీలీల చేసిన 'ఆదికేశవ' .. 'ఎక్స్ ట్రా ఆర్డినరీ మెన్' సినిమాలు చాలా దారుణమైన పరాజయాలను చూశాయి. ఆ తరువాత వచ్చిన 'గుంటూరు కారం' యావరేజ్ టాక్ నే తెచ్చుకుంది. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' మాత్రమే సెట్స్ పై ఉంది. ఈ నేపథ్యంలో ఆమె మరోసారి రవితేజతో కలిసి సందడి చేయనుందనే టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం రవితేజ 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నాడు. ఆ తరువాత సినిమాను ఆయన సితార బ్యానర్లో చేయనున్నట్టుగా సమాచారం. ఈ సినిమాతో భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సినిమా కోసం కథానాయికగా శ్రీలీలను తీసుకోనున్నారని సమాచారం. అదే నిజమైతే, 'ధమాకా' తరువాత ఈ జంట సందడి చేసే సినిమా ఇదే అవుతుంది.

